# హైడ్రా పోలీస్ స్టేషన్ రెడీ..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాకు ఇప్పుడు పోలీసు స్టేషన్ తోడయ్యింది. హైడ్రా కార్యాలయం బుద్ధభవన్ పక్కనే హైడ్రా పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభిస్తున్నారు. డిజాస్టర్, ఫైర్ విభాగాల మాదిరే సొంతంగా పోలీసు స్టేషన్ తోడవ్వడంతో హైడ్రా కార్యకలాపాలకు మరింత బలం సమకూరనుంది. ఈ పోలీసు స్టేషన్‌కు ఎస్‌హెచ్‌వోగా ఏసీపీ పి. తిరుమల్ నియమితులయ్యారు. ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది ఎస్ఐలు, 30 మంది కానిస్టేబుల్స్ ప్రస్తుతానికి ఈ పోలీసు స్టేషన్‌కు కేటాయించారు. జీ౦2గా నిర్మాణమైన ఈ పోలీసు స్టేషన్‌లో 10,500ల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు.


అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక


# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానాలు రద్దు

శంషాబాద్ :అమృత్ తెలంగాణ: జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం ఘటనకు ప్రతీకారంగా భారత్ జరిపిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శంషా బాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. బుధవారం ఎయిర్‌పోర్టు నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన విమానాలను మధ్యాహ్నం 12 గంటల నుంచి రద్దు చేసినట్టు అధికారులు తెలిపారు. ప్రధానంగా జమ్ము, శ్రీనగర్, జోధ్పూర్, అమృత్‌సర్, బుజ్, జాంనగర్, ఛండీఘర్, రాజ్‌కోట్‌కు వెళ్లాల్సిన పలు విమానాలను రద్దు చేశారు. దీంతోపాటు రెండు అంతర్జాతీయ విమానాలను దారి మళ్లించారు.

శంషాబాద్‌లో మాక్ డ్రిల్

ఉద్రిక్తత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ సూచించారు. ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ శంషాబాద్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో సాయంత్రం బస్‌స్టేషన్ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు.


సంపుటి: 01 సంచిక : 210. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ గురువారం.08.05.2025 పేజీలు:4, వెల:రూ.1.00


# సైన్యానికి అండగా ఉందాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మనమందరం సైన్యానికి అండగా ఉందామంటూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమయంలో రాజకీయాలకు, పార్టీలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో బుధవారం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్, హౌమ్ సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియా ప్రతినిధులతో కొద్ది సేపు మాట్లాడారు. దేశ సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇవ్వాలన్నారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేసినట్టు ప్రకటించారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని కోరారు. రక్తం, ఆహారం, అత్యవసర ఔషధాల నిల్వలను సిద్ధం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అసత్య వార్తలను అడ్డుకునేందుకు వీలుగా ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాంటి వార్తలను ప్రచారం చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసరమైన ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని సీఎం ఈ సందర్భంగా హెచ్చరించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా వచ్చి రాష్ట్రంలో నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రయివేటు ఆస్పత్రుల్లో బెడ్ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలనీ, రెడ్ క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సీఎం అధికారులను ఆదేశించారు. ప్రజలు భయభ్రాంతులకు గురి కావొద్దనీ, అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏవైనా అనుమానాలుంటే వెంటనే పోలీసు విభాగానికి ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. అసత్యవార్తల వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని సీఎం హెచ్చరించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానించాలని ఆయన ఆదేశించారు. అన్ని జిల్లా కేంద్రాలు, సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలన్నారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర, ఐటీ సంస్థల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలనీ, అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీట్ నేపథ్యం ఉన్నవారు, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.



# ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందే: కేసీఆర్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ:ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత సైన్యంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ఒక భారతీయుడిగా తాను గర్వపడుతున్నానని ఆయన అన్నారు. ఉగ్రవాదం సమూలంగా అంతం కావాల్సిందేనని ఆయన అభిప్రాయ పడ్డారు. "భారత సైన్యం ప్రదర్శించిన సైనిక పాటవానికి ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను" అని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏ రూపంలో ఉన్నా, ఏ దేశంలో ఉన్నా అది ప్రపంచ మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తుందని, దాని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని కచ్చితంగా అంతమొందించాలని ఉద్ఘాటించారు.



# హైదరాబాద్‌లో ఆపరేషన్ అభ్యాస్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: భారత్– పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో బుధవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. గోల్కొండ, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, మల్లాపూర్‌లలో మాక్ డ్రిల్ నిర్వహించారు. సరిగ్గా సాయంత్రం 4 గంటలకు పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్లు, అపార్ట్‌మెంట్ల వద్ద కూడా సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు, సహాయక సిబ్బంది ఎలా వ్యవహరించాలనే దానిపై అధికారులు అవగాహన కల్పించారు.హౌం సెక్రెటరీ రవి గుప్త, ఫైర్ సర్వీసెస్ డీజీ వై.నాగిరెడ్డి, అదనపు సీపీ విక్రమ్‌సింగ్ మాన్, ఐసీసీసీ ఇన్‌చార్జ్ కమలాసన్‌రెడ్డితో కలిసి నగర సీపీ డీజీ సీవీ ఆనంద్ మాక్ డ్రిల్‌ను కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో ప్రజల్లో అప్రమత్తత పెంచడానికి నగరంలో మాక్ డ్రిల్ నిర్వహించామని తెలిపారు. 54 సంవత్సరాల తర్వాత మాక్ డ్రిల్ జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ సన్నాహక చర్యలు మాత్రమేనని, ప్రజలెవరూ భయాందోళన చెందాల్సిన పనిలేదన్నారు. ఈ మాక్ డ్రిల్‌లో తమ లోపాలను సమీక్షించుకుని అప్రమత్తత మెరుగు పర్చేలా చేశామని తెలిపారు. యుద్ధానికి సంబంధించి లేదా ఇతర ఏ విషయాలకు సంబంధించైనా తప్పుడు వార్తలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. నాలుగు గంటలకు కమాండ్ కంట్రోల్స్ సెంటర్ నుంచి అలెర్ట్ ఇచ్చామని, రెండు నిమిషాల పాటు పోలీస్, ఫైర్ వాహనాలు, ఇండిస్ట్రియల్ సైరన్లు మోగాయన్నారు. నాలుగు ప్రాంతాల్లో మిస్సైల్ అటాక్ జరిగినట్టు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సందేశం ఇచ్చామని, అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు ఈ మాక్ డ్రిల్‌లో పాల్గొన్నారని తెలిపారు. నాలుగు ప్రాంతాల్లో పోలీసులు, జీహెచ్ఎంసీ, మెడికల్, ఫైర్, డిజాస్టర్, రెవెన్యూ ఇతర విభాగాల అధికారులు అందుబాటులో ఉన్నారని, మిస్సైల్ అటాక్ జరిగిన ప్రాంతాలకు తర వెళ్లడం, మంటలు అంటుకుంటే ఆర్పడం వంటి అంశాలను డ్రిల్‌లో చూపించామని వివరించారు. అంబులెన్స్‌లు రావడానికి.. వెళ్లడానికి ట్రాఫిక్ క్లియరెన్స్ ఇచ్చామని, లా అండ్ ఆర్డర్ పోలీసులు క్రౌడ్ కంట్రోల్ చేశారని వివరించారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాయపడిన వారికి వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేశారన్నారు.




# సైనిక దళాలకు మనమంతా మద్దతుగా నిలుద్దాం: మంత్రి శ్రీధర్ బాబు

షాద్ నగర్ :అమృత్ తెలంగాణ: పహల్గాం ఉగ్ర దాడికి ప్రతీకార చర్యల్లో భారత సైనిక దళాలు చేస్తున్న యుద్ధ పోరాటానికి రాష్ట్ర దేశ ప్రజలంతా సైనిక దళాల వెంటే ఉన్నారని రాష్ట్ర ఐటి శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం షాద్నగర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత శాంతి సామరస్యతల విషయంలో భారత సైనిక దళాలు ప్రాణ త్యాగాలకు ఓర్చి ముందుకు సాగుతున్నారని, ఇది దేశ ప్రజలకు ఎంతో గర్వకారణం అని, దేశంలో శాంతి సామరస్యాన్ని కాపాడుతూ.. దేశ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రజలు అందరూ భారత ప్రభుత్వం వెంటనే ఉంటారని అన్నారు. పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత సైనిక దళాల పరాక్రమానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. దేశ సమగ్రత కాపాడడం కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో తమ పార్టీ పూర్తిగా సంఘీభావం తెలుపుతున్నట్లు చెప్పారు . దేశంలో రాజకీయాల పరంగా సిద్ధాంతాల పరంగా వేరైనా దేశ సమగ్రతను శాంతి సామరస్యాన్ని కాపాడడానికి కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, తమ నేత రాహుల్ గాంధీ భారత ప్రభుత్వానికి మద్దతు పలికారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో అందరం అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. దేశమే ముఖ్యం.. దేశ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని స్పష్టం చశారు. దేశ సైనిక పోరాటాలు మనందరికీ గర్వకారణమని, సైనిక దళాలకు మనమంతా మద్దతుగా నిలుద్దామని అన్నారు.



# జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు వాస్తవాలే!

న్యూఢిల్లీ: అమృత్ తెలంగాణ: అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై వచ్చిన ఆరోపణలు వాస్తవాలేనని సుప్రీం కోర్టు నియమించిన దర్యాప్తు కమిటీ తన విచారణా నివేదికలో నిర్ధారించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నివేదికలోని కీలకమైన నిర్ధారణల దృష్ట్యా న్యాయమూర్తిని పదవి నుంచి తప్పుకోవాల్సిందిగా భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కోరినట్లు తెలిసింది. దర్యాప్తు కమిటీ నివేదికను జస్టిస్ వర్మకు సీజేఐ పంపించారు. సహజ న్యాయం సూత్రం ఆధారంగా సమాధానం ఇవ్వాల్సిందిగా కోరారని ఆ వర్గాలు తెలిపాయి. పంజాబ్–హర్యానా హైకోర్టు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ షీల్ నాగు, జి.ఎస్.సంధావాలియా, కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అను శివరామన్‌లతో కూడిన త్రిసభ్య కమిటీ నివేదికను సీజేఐకి అందచేఇంది. మే 3న దీన్ని ఖరారు చేశారు. 50మందికి పైగా వ్యక్తుల స్టేట్‌మెంట్‌లను, సాక్ష్యాధారాలను దర్యాప్తు కమిటీ విశ్లేషించింది. వీరిలో ఢిల్లీ పోలీసు కమిషనర్ సంజరు అరోరా, ఢిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్‌లు కూడా వున్నారు. మార్చి 14న రాత్రి 11.35గంటలకు అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో వర్మ అధికార నివాసంలోని స్టోర్‌రూమ్‌లో పెద్ద మొత్తంలో నగదు కట్టలు వున్నాయని వచ్చిన ఆరోపణలను ధ్రువీకరించేందుక స్పష్టమైన సాక్ష్యాధారాలు వున్నాయని కమిటీ కనుగొంది. కాగా ఈ నెల 13న పదవీ విరమణ చేయనున్న సీజేఐ ఖన్నా ఈ అంశాన్ని పరిష్కరించే అవకాశం వుంది. సీనియర్ కొలీజియం సభ్యులతో ఆయన ఈ నివేదికలోని అంశాలను చర్చించినట్లు తెలిసిందని ఆ వర్గాలు తెలిపాయి. జస్టిస్ వర్మ ఇంట్లో పెద్ద ఎత్తున నగదు కట్టలు దొరికిన నేపథ్యంలో ఈ విషయమై పెద్ద వివాదం రేగడంతో పలు చర్యలు తీసుకున్నారు. త్రిసభ్య విచారణా కమిటీని వేయడం, ఢిల్లీ హైకోర్టులో జస్టిస్ వర్మ నుండి జ్యుడీషియల్ కార్యకలాపాలను తొలగించడం, తర్వాత ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడం వంటి పలు పరిణామాలు సంభవించాయి. అలహాబాద్ హైకోర్టులో ఎలాంటి జ్యుడీషియల్ కార్యకలాపాలు వర్మకు అప్పగించరాదని మార్చి 28న సుప్రీం కోర్టు అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను కోరింది





# సీఎం రేవంత్ అత్యవసర సమీక్షా సమావేశం..

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన బుధవారం ఉదయం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మంత్రులందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.




# 10 మంది జైషే చీఫ్ కుటుంబ సభ్యుల హతం

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత వైమానిక దళం జరిపిన దాడిలో పది మంది కుటుంబ సభ్యులు, నలుగురు సహచరులు మరణించారని ఉగ్రవాద సంస్థ జైషే మహమ్మద్ అధిపతి మౌలానా మసూద్ అజ్‌హర్ తెలిపారని పీటీఐ వార్తా సంస్థ చెప్పింది. భారత్ లో జరిగిన అనేక ఉగ్రవాద దాడుల వెనుక మసూద్ అజ్‌హర్ హస్తం ఉందన్న విషయం తెలిసిందే. అతన్ని ఐరాస భద్రతా మండలి అంతర్జా తీయ ఉగ్రవాదిగా పరిగణిస్తోంది. బహావల్‌పూర్‌లోని జైషే మహమ్మద్ కేంద్ర కార్యాలయం జామియా మసీద్ సుభాన్ అల్లాపై భారత దళా లు జరిపిన క్షిపణి దాడిలో అజ్‌హర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, కుటుంబం లోని ఐదుగురు పిల్లలు చనిపోయారు.'నా కుటుంబ సభ్యులలో పది మంది అల్లా ఆశీర్వాదం పొందారు. వీరిలో ఐదుగురు అమాయకులైన చిన్నారులు, నా సోదరి, ఆమె భర్త ఉన్నారు. నా స్కాలర్ (మేనల్లుడు) ఫాజిల్ భాంజే, ఆయన భార్య, నాకు ప్రేమపాత్రుడైన స్కాలర్ ఫాజిలా (భాంజీ) నా ప్రియ సోదరుడు హుజైఫా, ఆయన తల్లి, మరో ఇద్దరు సన్నిహితులు చనిపోయారు. చనిపో యిన వారందరూ అల్లా అతిథులే. ఇందుకు నేనేమీ విచారించడం లేదు. నిరాశ చెందడం లేదు. ఆ పద్నాలుగు మంది సభ్యులలో నేను కూడా ఉండి ఉంటే బాగుండేది' అని అజ్‌హర్ వ్యాఖ్యానించినట్లు పీటీఐ వార్తా సంస్థ తెలియజేసింది.



# బదిలీలపై నిషేధం ఎత్తివేయాలి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేయాలని తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీజీజీడీఏ) కోరింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.నరహరి, సెక్రెటరీ జనరల్ డాక్టర్ ఆర్.లాలు ప్రసాద్ రాథోడ్, రాష్ట్ర కోశాధికారి డాక్టర్ మహ్మద్ ఖాజా రవూఫుద్దీన్ తదితరులు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉస్మానియా మెడికల్ కాలేజ్, గాంధీ మెడికల్ కాలేజ్, కాకతీయ మెడికల్ కాలేజ్, నిజామాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లోని వివిధ విభాగాల్లో ఖాళీ ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని వారు కోరారు. సీనియర్ బోధనా సిబ్బంది కొరత కారణంగా వైద్య విద్య (పీజీ బోధన)తో పాటు రోగుల సేవలపై ప్రభావం పడుతున్నదని వారు తెలిపారు. ఇప్పటికీ మంజూరైన పలు పోస్టులు ఇంకా భర్తీ కాకుండా మిగిలిపోయాయని చెప్పారు. అదే సమయంలో పెరిఫెరియల్ మెడికల్ కాలేజీల్లో అర్హత కలిగిన వారు బదిలీపై ఆసక్తితో ఉన్నారని చెప్పారు. ఇప్పటికే ఉన్న ఖాళీలకు బదిలీలను అనుమతించడం ద్వారా ప్రభుత్వంపై అదనంగా ఆర్థికభారం పడకుండా సిబ్బంది పెరుగుతుందని సూచించారు. ఈ బదిలీలతో ఆయా మెడికల్ కాలేజీలు బలోపేతం కావడమే కాకుండా ఆరోగ్య సంరక్షణ సేవలు మరింత మెరుగవుతాయని సూచించారు.



# కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే మా యొక్క లక్ష్యం





సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ కిషన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ: ఉర్దూ అకాడమీకి చైర్మన్ ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి AC ఫంక్షన్ హాల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం, ఇచ్చోడలోని అభినందన కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ , మండల, బ్లాక్ , పట్టణ , జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు అతిధులు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకోసం కష్టపడే నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రతీ పదవికి ఐదు చొప్పున అప్లికేషన్లు స్వీకరించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు .అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇదిలా ఉంటె దేశ వ్యాప్త కులగణన డిమాండ్ చేసి కేంద్రం కులగణన చేసెలా కృషిచేసిన రాహుల్ గాంధీ చిత్రపటానికి, తెలంగాణాలో ప్రతీ పేదవాడు సన్నబియ్యం తినాలనే సదుద్దేశ్యంతో ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. జై భీం.. జై బాపు.. జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టి ర్యాలీలో పాలుపంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి , మాజీ ఎంపీ సోయం బాపురావు, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి , ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి , బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ , ఏఐసిసి సభ్యులు నరేష్ జాదవ్ , మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, మల్లెపూల నరసయ్య , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, టౌన్ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, అధికార ప్రతినిధి పసుల చంటి, ఇచ్చోడ మండల అధ్యక్షులు నారాయణ రెడ్డి, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, బేల మండల అధ్యక్షులు, ఫైజులా ఖాన్, మాజీ ఎంపీపీ ఏ వన్, మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులూ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని తరంగిణి AC ఫంక్షన్ హాల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం, ఇచ్చోడలోని అభినందన కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ ఆదిలాబాద్ పట్టణంలోని తరంగిణి AC ఫంక్షన్ హాల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం, ఇచ్చోడలోని అభినందన కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ గారు , పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ గార్లు ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామ , మండల, బ్లాక్ , పట్టణ , జిల్లా అధ్యక్ష పదవులను భర్తీ చేసేందుకు ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు అతిధులు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకోసం కష్టపడే నాయకులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రతీ పదవికి ఐదు చొప్పున అప్లికేషన్లు స్వీకరించి అధిష్టానానికి పరిశీలనకు పంపుతామన్నారు .అనంతరం అధిష్టానం నిర్ణయం మేరకు పదవుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇదిలా ఉంటె దేశ వ్యాప్త కులగణన డిమాండ్ చేసి కేంద్రం కులగణన చేసెలా కృషిచేసిన శ్రీ రాహుల్ గాంధీ గారి చిత్రపటానికి, తెలంగాణాలో ప్రతీ పేదవాడు సన్నబియ్యం తినాలనే సదుద్దేశ్యంతో ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. జై భీం.. జై బాపు.. జై సంవిధాన్ కార్యక్రమం చేపట్టి ర్యాలీలో పాలుపంచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి , మాజీ ఎంపీ సోయం బాపురావు, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి , ఆదిలాబాద్ నియోజకవర0

# ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి



అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత అయినా విద్యార్థులు ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ఉట్నూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు ఈ కళాశాలలో విద్యార్థులకు సరిపడే సీట్లు ఉన్నాయని అనుభవజ్ఞులైన అధ్యాపకులు విశాలమైన తరగతి గదులు ప్రైవేట్ కాలేజ్ కి దీటుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకొని వస్తే డిగ్రీ ఆన్లైన్ సర్వీస్ తెలంగాణ (D O S T) కళాశాలలోనే ఉచితంగా ఆన్లైన్ అడ్మిషన్ అప్లై చేయడం జరుగుతుందని అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాల కొరకు కళాశాలకు రావాలని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టీ ప్రతాప్ సింగ్ అన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు
## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి లో ఎమ్మెల్యే



కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే



ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా భైంసా మే 7 అమృత్ తెలంగాణ ప్రభుత్వం పథకాలు ప్రజలకు సత్వరం అందేలా చర్యలు చేపడుతున్నట్లు లిఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. బుధవారం భైంసా లోని ఐకేపీ కార్యాలయం లో పట్టణం, మండలానికి చెందిన 116 మంది ఎస్. సి. ఎస్. టి. మైనారిటీ లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణి చేసిన సందర్భంగా అయన మాట్లాడారు. గతం కంటే భిన్నంగా ధరఖాస్తు చేసుకున్న స్వల్ప కాలం లోనే లబ్ధిదారులకు చెక్కులు అందించడం జరుగుతుందన్నారు..కేవలం 118 మంది లబ్ధిదారులకు చెందిన దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయన్నారు.. లక్ష రూపాయల తో పాటు కాంగ్రెస్ సర్కార్ తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం హామీలను విస్మరించిందని ఈ విషయం పై అసెంబ్లీ లో మాట్లాడతానన్నారు.. కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ ఎం. పి. పి. అబ్దుల్ రజాక్, నాయకులు సొలంకి భీమ్ రావ్, పట్టణ,మండల బిజెపి అధ్యక్షులు రావుల రాము, సిరం సుష్మ రెడ్డి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎనుపోతుల మల్లేష్, నాయకులు పండిత్ రావ్, రావుల పోశెట్టి గాలి రాజు,, పి. ఎ. సి ఎస్ డైరెక్టర్ వడ్నప్ శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే,మాజీ సర్పంచ్ అప్పాల రాకేష్, తదితరులు ఉన్నారు..

# తెలంగాణ రియల్ హీరోస్ అవార్డ్ గ్రహీత ఎస్ఐ శ్రీకాంత్ నీ అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.



అమృత్.. తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : గత వర్షాకాలంలో 100 డైల్ కి స్పందించి నిండు ప్రాణాలని కాపాడినందుకు జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న సారంగాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ ని జిల్లా ఎస్పీ డా .జి.జానకి షర్మిల ఐపిఎస్ అభినందించారు. మంచి పనులు చేసే వారికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు

# భైంసా పట్టణంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ



అమృత్ తెలంగాణ భైంసా న్యూస్. జీ నెట్వర్క్ నుండి తెలంగాణ రియల్ హీరోస్ అవార్డ్ గ్రహీత ఇన్స్పెక్టర్ గోపినాథ్ నీ అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్. గత వర్షాకాలంలో 100 డైల్ కి స్పందించి నిండు ప్రాణాలని కాపాడినందుకు జీ నెట్వర్క్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి చేతులమీదుగా తెలంగాణ రియల్ హీరోస్ అవార్డుని అందుకున్న భైంసా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోపినాథ్ నీ జిల్లా ఎస్పీ అభినందించారు. బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు షి టీమ్ సిబ్బంది తో కొన్ని కుటుంబ కలహాల కేసులలో ఇరు పార్టీ వారికి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయో మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు గోపినాథ్, మల్లేష్, ఎస్ఐ లు శంకర్, గణేష్, షి టీమ్ ఇంచార్జి మహిళా ఎస్ఐ పెర్సిస్ , షి టీమ్ సిబ్బంది, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు

# ప్రభుత్వాన్ని పాలించే సత్తా బీసీలకు మాత్రమే ఉంది...
## తెలంగాణ బీసీ హక్కులనేత సుంకేట పోశెట్టి,



తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకెటపో శెట్టి

నిర్మల్ జిల్లా భైంసా మే 7 అమృత తెలంగాణ విలేకరుల సమావేశంలో సుంకట పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం మోసపూరిత వాగ్దానాలు చేసి చేతి గుర్తుపై గెలిచి, ఇపుడు చేతులు ఎత్తివేయడం ఎంత వరకు సమంజసం, ఒకప్పుడు బీసీలు మాకు రాజ్యాది కారంలో భాగస్వామ్యం, కావాలని అంటె ఎగతాళి చేసిన మీరు ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనందున, మేము ఇచ్చిన హామీలను నెరవేర్చక పోతున్నాము అని బహిరంగంగానే,ప్రకటించడం, మీచేత గానీ తనానికి నిదర్శనం కాద అని తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకెటపో శెట్టి రాష్ట్ర ప్రభుత్వనికి పత్రిక ప్రకటన ద్వారా ప్రశ్నించారు. మీకు రాష్ట్రాన్ని పాలించే దమ్ము లేదని ఆ అధికారాన్ని, అనగ ముఖ్యమంత్రి పదవి తో పాటు మిగతా మంత్రుల శాఖలను మా బీసీ మేధావులకుఅప్ప, చెప్పి చూడండి గత ప్రభుత్వం లొ జరిగినా అవినీతికుంభ కోణాలను బయటకు లాగి, అత్యవసర సంక్షేమాలను, కొనసాగిస్తూ ప్రజా ప్రతినిధులైన, ఎం. ఎల్. ఎ. ఎం ఎల్. సి, మాజి ప్రతినిధుల పెన్షన్ లను రద్దు చేసి ప్రస్తుతమున్న, ఎం ఎల్ ఎ ఎం ఎల్ సి, జీతబత్యాలను సవరించి బడుగు బల హీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆలోచించి రాష్ట్ర ప్రభుత్వ న్నీ అభివృద్ధి పథం లొ పాలించే సత్తాను ఒక బీసీలకె ఉందని నిరూపిస్తామని, ఆయన అన్నారు.

# ఆదిలాబాద్ పత్తి కొనుగోలులో అక్రమాలు జరిగినాయి అక్రమాలలో ఎమ్మెల్యే సహకారం ఉందని ప్రెస్ మీట్ లో మాట్లాడిన జోగు రామన్న మాటల్ని ఖండిస్తున్నామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఫైర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఎండల వేడికి జరిగిపోయిన జోగు రామన్న ఏది జరుగుతే ఎవరికి సంబంధం ఉంటుందో ... కనీసం అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు వ్యవసాయ శాఖ మంత్రికి నేను ఫిర్యాదు చేస్తేనే.. ఆదిలాబాద్ లో కొన్ని జిన్నింగ్ మిల్లులు ఎక్కువ పత్తి కొనుగోలు చేశారని ఆరోపణలు వస్తున్నాయని... కల్టివేషన్ చేయని వారికి కూడా కల్టివేషన్ చేసిన వారి వ్యవసాయ శాఖ పత్రాలు జారిచేసిన ఆరోపణలు వస్తున్నాయి.. రైతుల గురించి జోగు రామన్న మాట్లాడేటప్పుడు... ఆదిలాబాద్ లో జరిగినటువంటి అనేకమైనటువంటి కుంభకోణాలు లో ఆరోజు మంత్రిగా ఉన్నప్పుడు పేపర్లలో టీవీలలో వార్తలు వచ్చాయన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు కల్ప కుంభకోణం , హరితహారం కుంభకోణం, బీసీ కార్పొరేషన్ లో రుణాలకు, మీకు ప్రత్యక్షంగా పరోక్షంగా పాత్ర ఉందన్నారు.. నాడు నేడు రైతుల కొరకు ఆందోళన చేసి వారి కి అండగా నిలిచింది నేనునని గుర్తు చేశారు.. జోగు రామన్న మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోవాలని హితో పలికారు.. నేను మాట్లాడితే నీకు కష్టమవుతది జోగు రామన్న.. నాకు సంబంధం లేనటువంటి వ్యవహారాలలో.. నా మీద బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి అన్నారు.. నీ మీద మాట్లాడాలంటే అనేకమైనటువంటి విశాలు ఉన్నాయన్నారు.. ప్రజలు నీకు ఒక శిక్ష ఖరారు చేశారన్నారు.. నాలుగుసార్లు ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు కానీ పనులు ఇప్పుడు పనులు ఇక్కడ పాయల్ శంకరకు పేరు వస్తుందో అని.. పాల్ శంకర్ కి పేరు వస్తే దాన్ని చూసి నువ్వు తట్టుకోలేవని చిల్లర రాజకీయాలు మానుకోవాలి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వంతో విచారణ చేపట్టాలని కోరింది నేను.. వ్యవసాయ శాఖ మంత్రి కి కోరింది నేను.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది నేను... కేంద్ర ప్రభుత్వం నిధులు రూపాయి రైతుకి అందాలని ఖర్చు పెట్టాలని.. మధ్య దళారులు ప్రభుత్వం మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం కేంద్ర బృందం పర్యటన చేసింది అన్నారు. నీతిగా నిజాయితీగా రాజకీయాలలో ఉండాలనుకుంటున్నాం.. ప్రజల అవసరాల కొరకు ప్రజల మంచి కొరకు పని చేయాలనుకున్న.. ఈరోజు మాజీలైన డబ్బుల బెడద డబ్బుల బాధ తప్పడం లేదన్నారు.. అక్రమాలు చేసే అలవాటు నీకు నువ్వు.. లాలూచీ పడే అలవాటు నీకు ఉందన్నారు..కార్యక్రమంలో నాయకులు ఆదినాథ్. ఉష్కం రఘుపతి ఆకుల ప్రవీణ్ . జోగు రవి. దినేష్ మోటోలియ. రాజేష్. శ్రీనివాస్ వేద వ్యాస్. ముకుంద సూర్య నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యుద్ధమంటే.. చితికి పోయేది కింది స్థాయి కుటుంబాలే..... మధ్యతరగతి జీవితాలే..

అమృత్ తెలంగాణ : ముందు మన అంతరంగంలో ఉదయించి, రగులుకొని
జరజరా దేశమంతటా పాకి సరిహద్దులలో అస్తమిస్తుంది
దానికి తన పర భేదం లేదు
కేవలం విధ్వంస రచనయే దాని ఆప్త ప్రక్రియ
ఎవరి ప్రయోజనాల కోసం ఈ ప్రస్థానాలు?
యుద్ధం వలన పూర్తిగా ధ్వంసమయ్యేది
చితికిపోయేది కింది స్థాయి కుటుంబాలే
మధ్య తరగతి జీవితాలే
ప్రభుత్వాలదేముంది?
ప్రజల మీద పన్ను పోటుతో బాదెయ్యొచ్చు
ఇక బడా బాబులదా?
యుద్ధ నెపంతో ఎడాపెడా ధరలు పెంచవచ్చు
కృత్రిమ డిమాండ్ సృష్టించవచ్చు
వారికదీ ఒక సంపాదనా మార్గమే..!
ఎలా చూసినా
ఏ దేశంలోనైనా ఈ దీనులకే వేదన
నాదీ అదే ఆవేదన
బాగా అలసి పెను తుపానుకు కుప్పకూలిన దేశ వృక్ష దేహమిది
పైకి పాకుతూ పెరిగిన వ్యాపిత హరితం అమాయకమైంది
లోపలి ధ్వంస రచనను ఎలా అర్థం చేసుకోగలదు?
ఆ అంతరంగ కుహురంలో ఎన్ని వెతలు
ఎన్నెన్ని భావోద్వేగాలు?
యుద్ధం కన్నా యుద్ధ భయం ప్రమాదకరం
అలాగే..
యుద్ధం కన్నా యుద్ధ వాతావరణం
యుద్ధ ఉన్మాదం మరింత ప్రమాదకరం
యుద్ధం రాల్చే పసి ప్రాణాలెన్నో
ఒరిగే నర కంఠాలెన్నో
చితికి పోయే పచ్చని కుటుంబాలెన్నో
ఇంకేం మిగులుతాయి
కొన్ని ఒంటరి దేహాలు
మరికొన్ని ఒంటరి మనసులు
ఇంకొన్ని పునాదులతో సహా కుప్పకూలిన భవనాలు
లెక్కలేనన్ని విలాపాగ్నుల మధ్య మరికొన్ని వికటాట్ట హాసాలు
కావలసినంత ఉన్నాయి మన వద్ద
దేశం నుదుటి గీతలను ఆదేశించే,
విశ్లేషించే గీతలువిపరీత ద్వేషాన్ని రగిల్చే
ఉన్మాదపు రాతలుఫలితంగా కోట్ల మనసుల గుండె కోతలు
సరిహద్దుకి ఈవలా! ఆవలా!
అణుమాత్రం శాంతి విలువ తెలియడం కోసం
ఇరు దేశాల మధ్య అణు యుద్ధమే జరగాలా?
అదేదో ఉద్యమాల మూలంగా
ఇరు వైపులా అంతర్గతంగా
భావ సంఘర్షణ జరిగితే పోలా!?
కనీసం 90 శాతం ప్రజలకైనా
కడుపు నిండా తిండి
కంటి నిండా నిద్రా ప్రాప్తిస్తాయి!!



అమృత్ తెలంగాణ బ్యూరో
సీనియర్ రిపోర్టర్ కేఎల్ రాములు,

## జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండలాల వారిగా నిరక్షరాస్యుల వివరాలను సేకరించి, వారందరికీ కనీస విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం బాసర మండలాన్ని పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహాయంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి విద్య నేర్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు, అలాగే మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంఈవో, ఇతర అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. విద్యా సేవకులుగా స్వచ్ఛందంగా పనిచేసేందుకు చదువుకున్న యువత, రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు ముందుకు రావాలంటూ అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. బడి మానేసిన వారిని గుర్తించి ఓపెన్ పాఠశాలల్లో చేర్చాలని, చదువురాని వారికి పెద్దల విద్య ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఈవో పి. రామారావు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరుశురాం, డిఆర్డిఓ విజయలక్ష్మి, అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి తిరుపతి రావు, మెప్మా పిడి సుభాష్, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, లింబాద్రి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద చర్యలకు ప్రతికార చర్యగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అపరేషన్ సింధూర్ విజయవంతం అయిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతం పై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారికి ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో ఆత్మకు శాంతి చేకురుతుందన్నారు. ఈ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత దేశం వైపు చూడాలంటే ఇతర దేశాలకు వణుకు పుట్టించేలా చేసిందన్నారు. ప్రజలు కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వానికి అండగా ఉండాలని కోరారు.. కార్యక్రమంలో ఉష్కం రఘుపతి బిజెపి జిల్లా పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కుంటాల మండలం అందకూర్ గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో టెంట్, త్రాగునీరు తదితర వసతులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్... కొనుగోలు ప్రక్రియలో అలసత్వం కారణంగా రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి తరలించాలన్నారు. తేమ శాతం నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. తగినన్ని గన్ని సంచులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలుపాలని కలెక్టర్ రైతులను కోరారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఇద్దరు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష.

**శిక్ష విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు.**

**జైనథ్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణ, శిక్ష.**

**నేరస్తులకు శిక్షలు పడడంలో తమ వంతు పాత్ర పోషించిన సిబ్బందికి అభినందించిన జిల్లా ఎస్పీ**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వివరాలలో తేదీ 04-01-2022 రోజున జైనథ్ మండలం YRK కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద జరిగిన హత్య కేసులో ఈరోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె ప్రభాకర్ రావు ముద్దాయిలు ఇద్దరికీ యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు ఇద్దరిని చరో 4000 చొప్పున జరిమానా విధించడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. నిందితుల వివరాలు.

ఎ1) షేక్ అస్లాం s/o రుస్తుం r/o బంగారిగూడ.

ఎ2) కోకాటి విజయ్ s/o అనిల్ బంగారిగూడ.

వీరిద్దరూ కలిసి తమ మిత్రుడైన ఇందూర్ గజానంద్ s/o గంగన్న న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆదిలాబాద్ చెందిన వ్యక్తి ని నమ్మించి తనకున్న హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మోటార్ సైకిల్ ఎలాగైనా దొంగతనం చేయాలని కుట్రతో ఆదిలాబాద్ నుండి పథకం ప్రకారం జైనత్ వైపు చాందా మీదుగా తీసుకొని వెళ్ళినారు. డబ్బులు కావాలని ఉద్దేశంతో ఇందూర్ గజానంద్ ను కత్తితో గొంతు కోసి జైనథ్ శివారులోని YRK కన్స్ట్రక్షన్ ఏరియా వద్ద పడేసి మృతుడైన గజానంద్ మోటార్ సైకిల్ దొంగతనం చేసి పారిపోయినారు. అదే రోజు విషయం తెలుసుకున్న ఎస్సై కే జగదీష్ గౌడ్ స్థానిక సర్పంచ్ నుండి దరఖాస్తు తీసుకుని క్రైమ్ నెంబర్ 5/22 అండర్ సెక్షన్ 302, 382, 394, 201 r/w 24 ఐపిసి కింద కేసు నమోదు చేసి విచారించినారు, ఎస్సై బి పెర్సెన్ మరియు సీఐకే మల్లేష్ సహకరించక కే నరేష్ కుమార్ సిఐ గారు నిందితులను విచారించి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు, స్థానిక జిల్లా కోర్టు లో కోర్టు డ్యూటీ అధికారి జమీర్ 25 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా ప్రభుత్వ న్యాయవాది పిపి మేకల మధుకర్ మరియు రహీం లు సాక్షులను విచారించి నేరం రుజువు చేయగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు గారు ఇద్దరు నిందితులకు యావజ్జీవ కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా వేధించడం జరిగిందని తెలిపారు. కేసు నందు సాక్షులను విచారించి నేరం రుజువు చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ అభినందించారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ రికార్డులలో పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ భూములు, నిషేధిత జాబితాలో భూములు, సాదాబైనామాలు, హద్దుల తగాదాలు తదితర సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు ఉపయోగపడుతున్నాయని వివరించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులతో ముఖాముఖి చర్చించి వారి సమస్యలు తెలుసుకుంటున్నామని, ధరణి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి దరఖాస్తుకూ రశీదు ఇవ్వాలని, సత్వర విచారణ అనంతరం తహసీల్దార్ స్థాయిలో పరిష్కారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్‌ల నిర్వహణపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు తాగునీరు, ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనంతరం సమీపంలోని జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన ముగ్గురి అరెస్ట్.

**ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణ.**

**రోడ్లపై కత్తులతో ప్రదర్శనలు, బర్తడే లు చేస్తే కఠిన చర్యలు.**

**ప్రజలకు భయభ్రాంతులను గురి చేసేలా ఎలాంటి చర్యలైన చట్టం దృష్టిలో శిక్షార్హులే.**

**రోడ్లపై మరియు పబ్లిక్ స్థలాలలో మద్యం సేవించిన వారి పై కఠిన చర్యలు.**

**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**



అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : కత్తులతో సోషల్ మీడియాలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేలా పోస్టులు పెట్టిన ముగ్గురుపై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియ చేశారు. వివరాలలో ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తాటి గూడ కు చెందిన రాహుల్ జందాడే, క్రాంతి నగర్ కు చెందిన సయ్యద్ రిజ్వాన్, మహాలక్ష్మి వాడ చెందిన తైవార్ ఖాన్ లు సోషల్ మీడియాలో కత్తులను పట్టుకొని ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా వీడియోలను పోస్ట్ చేసిన కారణంగా వీరిపై క్రైమ్ నెంబర్ 216/25 తో అండర్ సెక్షన్ 25(1)(a) ఆర్మ్స్ యాక్ట్ నందు 351 (3) బిఎన్ఎస్ మరియు 67 ఐ టి యాక్ట్ తో కేసును నమోదు చేసినట్లు తెలిపారు. సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన, యువత కత్తులతో ప్రజలను భయభ్రాంతులను గురి చేసేలా సోషల్ మీడియా నందు పోస్టులకు పెట్టిన వారిపై , రోడ్లపై పుట్టినరోజు కార్యక్రమాలను నిర్వహించిన, అనధికారికంగా ఎలాంటి కార్యక్రమాలను కత్తులతో నిర్వహించి నా వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా రోడ్లపై మరియు పబ్లిక్ స్థలాలలో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# బుత్ గెలిస్తేనే బోథ్ గెలుస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ టిపిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బీన్ హంధాని కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బోథ్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగింది ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉర్ద అకాడమీ చైర్మన్, టి పి సి సి ఉపాధ్యక్షులు తాహీర్ బీన్ హంధాని , పిసిసి ప్రధాన కార్యదర్శి చెట్ల సత్యనారాయణ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బుత్ స్థాయిలో పార్టీ నిర్మాణం, ఎన్నికల ఎత్తుగడలు, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలనుప్రజల్లోకి తిసుకువెళ్తేనే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని దిశ నిర్దేశం చేశారు ఏఐసిసి పిలుపుమేరకు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తల అభిప్రాయాలను, సూచనలను పరిగణలోకి తీసుకొని పార్టీ సంస్థాగత నిర్మాణంలో, ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో వారికి స్థాయికి తగ్గట్టు కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపుని ఇస్తామని పేర్కొన్నారు ఆదిలాబాద్ జిల్లాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టితో చూస్తున్నారని సమీప భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఈ జిల్లాలో చేపడుతున్నట్టు, అభివృద్ధికి మరిన్ని నిధులు ప్రత్యేక నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలపై పార్టీతో ప్రభుత్వంతో కార్యకర్తలు ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, మాజీ ఎంపి సోయం బాపూరావు, కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి, సీనియర్ నాయకులు, నరేష్ జాదవ్,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, బోత్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి,ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్, మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి, మల్లెపూల నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, యువజన కాంగ్రెస్ , మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్,మైనార్టీ సెల్,బ్లాక్ ప్రెసిడెంట్ ,నియోజకవర్గం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ 10 మండలాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ జిల్లా కేంద్రంలోని కోర్టు కార్యాలయంలో బుధవారం సాయంత్రం నూతన జిల్లా న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఎస్. శ్రీవాణి ని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను జడ్జి సాదరంగా ఆహ్వానించారు. పూల మొక్కను అందించి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

# కొల్లేరును 3వ కాంటూరుకు పరిమితం చేయాలి : సిఎం చంద్రబాబుకు వి.శ్రీనివాసరావు లేఖ



విజయవాడ :అమృత్ తెలంగాణ: కొల్లేరు శాశ్వత పరిష్కారం కోసం 3వ కాంటూరు వరకు కుదించి, ఎకో సెన్సిటీవ్ జోన్‌ను 3వ కాంటూరుకు పరిమితం చేయాలని కోరుతూ సిఎం చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ రాశారు. " కొల్లేరును 3వ కాంటూరు నుండి 5వ కాంటూరుకు విస్తరింపచేయడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో మీరు కొల్లేరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని, 2014లో ప్రధాని మోడీ భీమవరం వచ్చిన సందర్భంగా మీ సమక్షంలో జరిగిన బహిరంగ సభలో ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకోవాలని కోరుతున్నాను. పర్యావరణం, పక్షుల ఆవాసానికి కొల్లేరు నిలయం అనడంలో సందేహం లేదు. అదే క్రమంలో అనేక వందల సంవత్సరాలుగా చేపల వేట ప్రధాన వృత్తిగా కొల్లేరులో జీవనాన్ని సాగిస్తున్న బిసి, ఎస్సీ, ఇతర పేద కొల్లేరు ప్రజల సమస్యలను పరిష్కరించడం కూడా అంతే ప్రాధాన్యత కలిగిన అంశమని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ సమస్యపై సుప్రీం కోర్టులో సాగుతున్న కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీడ్ కావాలని, తక్షణం అఖిలపక్ష పార్టీల సమావేశం జరిపి ప్రభుత్వం కొల్లేరు ప్రజలను ఆదుకోవడానికి శాశ్వత పరిష్కారానికై చొరవ చేయాలని కోరుతున్నాను. గతంలో మీ హయంలోనే 1999లో కొల్లేరును 5వ కాంటూరుకు విస్తరింపచేస్తూ జి.వో. నెంబర్ 120 తీసుకువచ్చారు. తర్వాత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆ జి.వో.ను ఆపరేషన్ కొల్లేరు పేరుతో ప్రభుత్వం ఇచ్చిన సొసైటీలు, జిరాయితీ భూముల్లోని చేపల చెరువులను విధ్వంసం చేసి అమలు చేయడంతో కొల్లేరు ప్రజల బతుకులు రోడ్డున పడ్డాయి. వారి జీవితాలు తిరిగి యధావిధిగా కొనసాగాలంటే కొల్లేరును 5 నుండి తిరిగి 3వ కాంటూరుకు కుదించాలని, కొల్లేరు ప్రజలకు ఉపాధి కల్పించాలని, సొసైటీలు, జిరాయితీ భూములను పునరుద్ధరించాలని, మిగులు భూములు కొల్లేరు పేదలకు పంచాలని, కొల్లేరు గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ఎన్నికల సమయంలో కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన రాజకీయ పార్టీల నాయకులు కొల్లేరు ప్రజలను ఆదుకుంటామని, వారికి రక్షణగా ఉంటామని వాగ్ధానాలు చేశారు. కాని ఆ వాగ్ధానాలను అమలు చేసిన దాఖలాలు లేవు. ప్రస్తుత పరిస్థితుల వలన కొల్లేరు ప్రజల ఉపాధి అవకాశాలు దారుణంగా దెబ్బతినడంతో ఇప్పటికే అనేక మంది దూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, జస్టిస్ మిత్రా కమిటీ, శ్రీరామకృష్ణయ్య కమిటీల సిఫార్సులను అమలు చేయాలని కోరుతున్నాను. కొల్లేరు కాలుష్యానికి అక్కడి ప్రజలు కారణం కాదని అటు కృష్ణా, ఇటు ఏలూరు జిల్లాల పరిశ్రమలు విడుదల చేస్తున్న వ్యర్థాలు, మురుగు డ్రైన్ల వలనే కొల్లేరు కాలుష్యమవుతోందని అనేక నివేదికలు స్పష్టంగా చెబుతున్నాయి. కాలుష్య నివారణకు రెగ్యులేటర్లు నిర్మించాలని, కొల్లేరు వరద ముంపు నివారణ చర్యలు చేపట్టాలని, కొల్లేరులోకి వచ్చే మురుగు డ్రైన్లు బాగు చేయాలని, ఆధునీకరించాలని, పూడిక తీయాలని, తుమ్మ, కిక్కిస, గుర్రపుడెక్క తొలగించాలని (ఛానలైజేషన్), అందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను. కొల్లేరులో పెనుమాకలంక తదితర గ్రామాల్లో కరకట్టలు లేకపోవడంతో వరద నీరు గ్రామాలపైకి వచ్చి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొల్లేరు ఆపరేషన్ సందర్భంగా కొల్లేరు ప్రజలకు అప్పటి ప్రభుత్వాలు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నాను. కొల్లేరు పక్షులను, కొల్లేరు పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో కొల్లేరు ప్రజలను రక్షించుకోవడం, వారి ఉపాధిని కాపాడటం కూడా అంతే ముఖ్యమని భావిస్తున్నాను. ఇకనైనా అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని, భీమవరంలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నిలబెట్టుకొనేలా కొల్లేరును 5వ కాంటూరు నుండి 3వ కాంటూరుకు కుదించి, అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. పర్యావరణ సున్నిత ప్రాంత (ఎకో సెన్సిటీవ్ జోన్) పరిధి కాంటూరు 3 లోపుకు పరిమితం చేసేలా కేంద్రం, పర్యావరణ మంత్రిత్వ శాఖ తగు చర్యలు తీసుకునేలా మీరు, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరుతున్నాను. " అని లేఖలో వి.శ్రీనివాసరావు కోరారు.

# ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి : కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి:అమృత్ తెలంగాణ: గంగమ్మ ఆలయ పరిసరాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో యాత్రికులకు కల్పించిన ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ప్రజలతో మాట్లాడి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జాతర కు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. క్యూ లైన్ల వద్ద ప్రజల మధ్య తోపులాట జరగకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్లు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, ఆలయ ఈ.ఓ. జయకుమార్, ఏసీపీ బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లాలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని, పలు మండలాల్లో ఆక్రమణకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను గుర్తిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు నాలుగు మండలాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని కబ్జా చేసిన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గత ఆరు నెలలుగా జిల్లాలోని వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న ఆక్రమణల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఈ భూములు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. నిర్మల్ గ్రామీణ మండలంలో 35.03 ఎకరాలు (రూ.5.77 కోట్లు), భైంసా మండలంలో 18.31 ఎకరాలు (రూ.2.07 కోట్లు), నర్సాపూర్(జి) మండలంలో 16 ఎకరాలు (రూ.2.04 కోట్లు), లోకేశ్వరం మండలంలో 12.25 ఎకరాలు (రూ.1.34 కోట్లు) మొత్తం 82 ఎకరాలలు అన్యాక్రాంతం అయిన కోట్లాది విలువైన ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఆక్రమణదారులపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ప్రభుత్వ భూముల ఆక్రమణల గుర్తింపు ప్రక్రియ పలు మండలాలోని 260 ఎకరాలలో కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెవెన్యూ, అటవీ భూములు, చెరువు శిఖం భూములు, సాగునీటి ప్రాజెక్టుల కాలువలు తదితర భూములను అక్రమంగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# కేంద్రప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లాపరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వ పథకం కింద జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పారిశ్రామిక రంగాల పనితీరును మెరుగుపరిచేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రంలో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమల సంస్థ జిల్లాకు మేనేజర్ ఈడి సిఅసిస్టెంట్ మేనేజర్ ఈడిసి పోస్టులను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు మే, 10వ తేదీని చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. అభ్యర్థులు www. nimsme.gov.in వెబ్ సైట్ ను సంప్రదించాలని, ఇతర వివరాలకు జిల్లా మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం రూమ్ నెంబర్ F–5, కలెక్టరేట్ (IDOC)లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.





# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన కేడీ!



అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేష మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కోంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒణుకు..బెణుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి




సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.

# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!



ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది. అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com